18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 6 జనవరి 2025 పేజీలు : 11

# నారపల్లి కట్టమైసమ్మ దేవాలయం ధ్వంసం



- కఠిన చర్యలు తీసుకోవాలి
- బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): మేడ్చల్ నియోజ కవర్గం లోని నారపల్లిలో పురాతన కట్టమైసమ్మ దేవాలయం ధ్వంసం ఘటనపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలకు కూడా భద్రత లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 3లో

# అస్తవ్యస్తంగా మేడ్చల్ శానిటేషన్ వ్యవస్థ

- చెత్త సేకరణ సైతం డబ్బులు వసూలు చేస్తున్న వైనం
- తుమ్మ చెరువు ఉసురుతీస్తున్న శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం
- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- దోమల నివారణపై పట్టించుకోని శానిటేషన్ అధికారులు





కేఎల్ఆర్ ఫేస్ టూలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 5) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ఆయా వార్డులలో గల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మిగతా 3లో

# ఆర్యవైశ్యులు సేవా తత్పరులు

**రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వక్తలు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 05) : రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం చంపాపేట్ లోని సామ సరస్వతి గార్డెన్ లో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ ప్రారంభకులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, సభాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్ నగర్ శాసనసభ్యులు శంకర్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త, జైల్స్ రిటైర్డ్ డిజిపి గోపీనాథ్ రెడ్డిలు హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మిగతా 2లో



## స్త్రీ విద్యా వికాసానికి నాంది పలికిన
# మహనీయురాలు సావిత్రిబాయి పూలే

- సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి
- సావిత్రిబాయి జయంతిని రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05): స్త్రీ విద్యా వికాసానికి నాంది పలికిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 307వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రముఖ సంఘసంస్కర్త,భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్నో అవమానాలను భరించి మహిళా విద్యా వికాసానికి పునాది వేసి తన భర్త జ్యోతిరావు పూలే అండతో పాఠశాలను ప్రారంభించి లకు మిగతా 3లో

# శరణుఘోషాతో మార్మోగిన ఊరెళ్ల

- మాజీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ
- పడిపూజకు హాజరైన ఎమ్మెల్యే యాదయ్య, నాయకులు కార్తీక్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి5) : స్వామియే శరణం అయ్యప్ప.... శరణం శరణం అయ్యప్ప.... స్వామి శరణం అయ్యప్ప.... అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఊరెళ్ల గ్రామం మార్మోగింది. మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఊరెళ్ల గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా జరిగింది. ఉమాశంకర్‌రెడ్డి గురుస్వామి కరకములచే అయ్యప్ప స్వామి మహాపడి పూజను అంగరంగ వైభవంగా జరిపించారు. 18మెట్లను పూల మాలలతో అలంకరించారు. ఉదయం గణపతి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఈపడిపూజ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీఆర్ఎస్ యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడుచుకోవాలని సూచించారు. దైవచింతన అలవర్చుకుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఇలాంటి పూజ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామంలో పండగ వాతావరణం ఉంటుందన్నారు. అయ్యప్పస్వామి పడిపూజకు ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్థులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పడిపూజ అనంతరం మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, వీరేశం పడిని కాల్చి మొక్కులు తీర్చుకున్నారు. మిగతా 2లో



# పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎస్‌జెఆర్ పేరు పెట్టడం గర్వకారణం

**నాలుగు జిల్లాల భూములను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టుకు జైపాల్‌రెడ్డి పేరు పెట్టడాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు : ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి కల్వకుర్తికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కార గ్రహీత, కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి పేరును పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు పెట్టాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం హర్షదాయకమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎస్‌జెఆర్ పేరు పెట్టాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవంగా తీర్మాణించడాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెర్టుకు దివంగత సూధిని జైపాల్‌రెడ్డి పెరుపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆదివారం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మచ్చలేని నేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, ప్రజాస్వామ్యవాదిగా కీర్తిగడించిన సూధిని భావితరాలకు ఆదర్శప్రాయులన్నారు. ఆయన పేరును సాగునీటి ప్రాజెక్టుకు నామకరణం చేయసంకల్పంచిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పరమళించిన మానవత్వం

★ బ్రెయిన్ డెడ్ అయిన కానిస్టేబుల్ అవదానం సహకరించిన కుటుంబ సభ్యులు

★ అవయదానం మరొక మనిషికి ప్రాణదానం: రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 05): రాచకొండ కమీషనరేట్ కందుకూరు పోలీస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించిప పెద్దోళ్ళ ప్రశాంత్‌రెడ్డి మరణం పొందుతూ...శరీరఅవ యదానం చేయడానాకి కుటుంబ సభ్యులు సహకరించారు. రాచ కొండ కమీషనరేట్ కందుకూరు పోలీస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దోళ్ల ప్రశాంత్‌రెడ్డి డిసెంబర్ 28 న విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రాత్రి పదిగంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తలకు బలమైన గాయాలు తగిలి అపారక స్థితిలోకి వెళ్లడంతో మెరుగైన చికిత్సకై యశోద ఆసుపత్రికి తరలించగా శనివారం మరణించినట్లు తెలిపారు. దీనితో ప్రశాంత్‌రెడ్డి అవయవాలను తండ్రి రిటైర్ట్ అసిస్టెంట్ సబ్ ఇనిస్పెక్టర్ నాగిరెడ్డి, భార్య సౌమ్య జీవన్ దాన్‌కు కిడ్నీలు, కాలేయం అప్పగించారు.తమ బిడ్డను కోల్పోయి అవయదానికి ముందుకు రావడం రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు అబినందించారు. మృతుని కుటుంబాని ప్రగాఢడ సానుభూతి తెలిపారు. అవయవదానాలు చేసిన వారు భౌతికంగా మరణించినప్పటికి జీవించి ఉన్నట్లేనని అన్నారు.ఆదివారం ఉప్పల్ నిర్వహించిన అంత్యక్రియలకు 90 వేల రూపాయలకు మంజూరు చేశారు. ప్రశాంత్‌రె డ్డికి మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి మృతుని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో సీఐ కె.సీతారాం, సంఘం అధ్యక్షులు సువర్ణ, సహచర సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి







మహేశ్వరం,మేజర్ న్యూస్ (జనవరి5): ఉచిత వైద్యశిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్, బోద యాదగిరిరెడ్డిలు అన్నారు.ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో కొండేటి హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాని ప్రారంభించారు. అన్నారు. రావిర్యాలలో మహిళలు గర్భిణీ స్త్రీలు సంతన లే మితో భాద పడుతున్ను దంపతుల డాక్టర్ సౌమ్యశ్రీ ,ప్రశాంతి గైనకాలజీస్టు సంప్రదించాలని మధుమేహం,షుగర్,బిపి థైరాయిడ్ వంటి వ్యాధులకు డాక్టర్ ప్రమోద్‌కుమార్,పిల్లల డాక్టర్ తాగ్యరాజు సంప్రదించాలని కోరారు . ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం గర్భిణీ స్త్రీలకు సంతానలేమితో బాధపడుతన్నువారికి ఉచిత ఓపి సౌకర్యాం కలదని అన్నారు.ఆసుపత్రిలో ప్రతి సోమవారం బిపి, షుగర్,థైరాయిడ్‌కు ఉచిత ఓపి కలదని, అన్ని రకాల వైద్య పరీక్షలపై 20 శాతం డిస్కౌంట్ సదుపాయాకలదని అన్నారు.ఈకార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య, జయరాజ్ మౌనిక మహేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

★ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులుగా యెగ్గే మల్లేష్ ఎన్నిక




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 05): కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను కురుమ సంఘం సభ్యులందరు తోపాటు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యోగ్గే మల్లేష్ చేతుల మీదగా ఆదివారం ఆవిష్కరించారు.మహేశ్వరం నియోజకవర్గం లోనీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులుగా యెగ్గే మల్లేష్ కురుమ ఎమ్మెల్సీగా ఎన్నుకున్న శుభ సందర్భంలో రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం సిద్దాల దశరథ రూపందించిన ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కురుమ సంఘం లో సభ్యులందరూ సంఘాన్ని బలోపేతనానికి అందరూ కలిసికట్టుగా ఒక తాడుపై నిలబడినప్పుడే అధికారికంగా పదవులు దక్కుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బండారు నారాయణ, ఉపాధ్యక్షులుగా వస్పరి శంకర్, కురుమ సంఘం హాస్టల్ చైర్మన్ గా కొలుకుల నరసింహ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులుగా సిద్దాల దశరథ, గొర్ల కాపార్లు సంఘం జిల్లా అధ్యక్షులు క్రిష్ణగోని సదానందం, సంఘం నాయకులు సిద్దాల బలప్ప, సిద్దాల శ్రీశైలం, మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు దేవరింటి వెంకటేష్, అచ్చిని యాదగిరి, సిద్దాల జగదీష్, పద్మశ్రీ, రేణుక, మేకల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షున్ని కలిసిన చేవెళ్ల ఆర్యవైశ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి5) : రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన గందె సురేష్‌గుప్తా, కార్యవర్గ సభ్యులను ఆదివారం చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశంగుప్తా మాట్లాడుతూ.... ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ఎదిగెందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో దామరిగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రభుగుప్తా, రఘుగుప్తా, భద్రసేనగుప్తా, సాయి సచిన్ తదితరులు ఉన్నారు.

## శ్రీ బాల మణికంఠ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కేఎల్‌ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 05):మామిడి పల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాల్ సతీష్ గౌడ్, కళ్లెం నరేష్ గౌడ్,లాల్ విజయ్ గౌడ్, ఇ రాజు, శ్రీనివాస్ గౌడ్, చెన్నయ్య, జి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సేవా తత్పరులు

***మొదటిపేజీ తరువాయి...*** ఆర్యవైశ్యులు అంటేనే సేవ తత్పరులని అన్నారు. అన్నదానము కంటే విధ్యా దానం గొప్పదని, ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఆర్యవైశ్యులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. రాబోయే సంస్థ గత ఎన్నికల్లో వైశ్యులకు సమచిత స్థానం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులుగా గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా కిరణ్ కుమార్ గుప్త, కోశాధికారిగా వనపర్తి బద్రీనాథ్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభాకర్ గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శిగా తెరటిపల్లి శ్రీనివాస్ గుప్తా, మహిళ అధ్యక్షురాలుగా రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా రాధిక, కోశాధికారిగా విజయలక్ష్మి, యువజన సంఘం అధ్యక్షులుగా రాహుల్ గుప్తా, వాసవి సేవాదళ్ అధ్యక్షులుగా బచ్చు మహేష్ గుప్తా, రాజకీయ కమిటీ అధ్యక్షులుగా కొత్త రవికుమార్ గుప్త, కోశాధికారిగా లకుమారపు వినీల్ కుమార్ గుప్తాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గణేష్ గుప్త, ఉప్పల శారద ,చింతల రవికుమార్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, పెద్ద ఎత్తున సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# శరణుఘోషాతో మార్మోగిన ఊరెళ్ల

***మొదటిపేజీ తరువాయి...*** అనంతరం 41రోజులు దీక్ష చేపట్టి స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించి శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనంకు ప్రయణమయ్యారు. ఈపూజ కార్యక్రమంకు హాజరైన ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మహిళలు, గ్రామస్థులు, స్వాములు, భక్తులకు వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్,నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగా శ్రీధర్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి,గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మాజీ సర్పంచులు జహంగీర్, ఊరడి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, సీనియర్ నాయకులు గుడుపల్లి నర్సింహ్మారెడ్డి, మంగలి యాదగిరి, రాంప్రసాద్, విఘ్నేశ్, దామరిగిద్ద మాజీ సర్పంచ్ మదుసూదన్‌గుప్తా, మద్దెల జంగయ్య, బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రేణు రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 05): మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మొకురాల పుల్లమ్మ శనివారం మృతి చెందడం జరిగింది. పుల్లమ్మ మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహకారంగా బాధ్యత కుటుంబానికి 2వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అదేవిధంగా మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, డేవిడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, శెట్టి రాజశేఖర్, బొడ్డె కిషన్, మట్ట అంజయ్య, జక్కుల మల్లేష్, ఆలూరి పరమేష్, పవన్ వాల్మీకి, రాహుల్, సురేష్, దేశముని, కొత్తపల్లి సీతారాములు, రాములు, ఊరుకొండ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల దీక్ష




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ జనవరి 05) : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆమనగల్లు మున్సిపల్ కార్మికులు చేపట్టిన 40గంటల దీక్ష ఆదివారం కొనసాగింది. ఈ దీక్షా శిబిరాన్ని పలువురు నాయకులు సందర్శించి మున్సిపల్ కార్మికులకు మద్ధతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతన చట్టం అమలుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ కార్మికులు హంసమ్మ, రవి, గోపి, విజయ్, జంగమ్మ, సుధాకర్, అంజయ్య, సిఐటియు ఏరియా కన్వీనర్ జిల్లెల్ల పెంటయ్య, సిపిఎం నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా మేడ్చల్ శానిటేషన్ వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి... శానిటేషన్ వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన పురపాలక శాఖ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ విధులలో నిర్లక్ష్యం కారణంగా శానిటేషన్ వ్యవస్థ మరింత అధ్వానంగా తయారైందని పురపాలక సంఘం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన పురపాలక సంఘం కమిషనర్ చర్యలు తీసుకోకపోవడంతో సమస్య మరింత జటిలంగా తయారైందని పురపాలక సంఘం ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల మేడ్చల్ పురాపాలక సంఘం పరిధిలోని పూడూరు గ్రామపంచాయతీ, రాయిలాపూర్ గ్రామపంచాయతీని విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో దాదాపుగా పారిశుధ్య సమస్య, మురుగునీరు వ్యవస్థ, చెత్త సేకరణ విషయంలో తీవ్రమైన జాప్యం నెలకొందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఉన్న ప్రాంతాలకు శానిటేషన్ సిబ్బంది సరిపోవడం లేదని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా పూడూర్, రాయిలాపూర్ గ్రామాలలో పారిశుధ్య సమస్యను పరిష్కరించడం మరింత జటిలంగా మారినట్లు కాంట్రాక్టు సిబ్బంది చెబుతున్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ నిర్లక్ష్యంతో సకాలంలో తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో శానిటేషన్ మరింత లోపించి చాలా ప్రాంతాలలో దుర్గంధం వెదజల్లుతుందని పలు కాలనీలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన కమిషనర్ సమగ్రమైన ప్రణాళికలతో ముందుకు పోకపోవడంతో సమస్య మరింత జటిలమైందని ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగం కల్పించుకొని సమగ్రమైన చర్యలు చేపట్టి శానిటేషన్ ను సమగ్రంగా నిర్వహించి పరిశుభ్రతను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**చెత్త సేకరణకు సైతం డబ్బులు వసూలు చేస్తున్న వైనం :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో చెత్త సేకరణకు ఇంటింటికి రూ.50లు వసూలు చేస్తున్న చెత్త సేకరణ రెండు మూడు రోజులకు ఒకసారి, కొన్ని కాలనీలలో వారానికి ఒకసారి మరికొన్ని చోట్ల పూర్తిగా నిర్లక్ష్యం తద్వారా పారిశుధ్యం పూర్తిగా లోపించి అపరిశుభ్రత వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నాయని వైద్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**తుమ్మ చెరువు ఉసురుతీస్తున్న శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం :**
నీరు లేని మనిషిని సమాజానికి ఊహించుకోవడం దుర్లభం. ముఖ్యంగా చెరువులు, కుంటలు నదులను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రజలు అధికారులపై ఎంతైనా ఉంది. అలాంటిది సేకరించిన చెత్తను తుమ్మ చెరువు లాంటి చెరువులలో వేయకుండా అలాగే మురుగునీటిని చెరువులలో కలపకుండా చేయడం ద్వారా చెరువులు తమ ఉనికిని కోల్పోకుండా చెరువుల లో ఉన్న నీరు స్వచ్ఛందంగా ఉంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవం


తుమ్మ చెరువులో పేరుకుపోయిన చెత్త

త్ రెడ్డి చెరువులు, కుంటలు నదుల పరిరక్షణ కొరకు హైడ్రా వంటి సంస్థను రంగంలోకి దించి పరిస్థితులను చక్కబెడుతుంటే దానికి పూర్తి భిన్నంగా మేడ్చ ల్ కమిషనర్, శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం డడం విడ్డూరం.

**డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం వారంలో రెండు మూడు రోజులు మురుగునీరు వ్యవస్థ రోడ్లపైనే పారుతూ దుర్గంధం వెదజల్లుతున్న సమగ్రమైన చర్యలు తీసుకోవడంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తద్వారా పారిశుద్యం లోపించి పరిశు భ్రత మరింత కుంటుపడుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మేడ్చల్ పురపాలక సంఘ కమిషనర్ కార్యాలయానికి పరిమితం అవుతున్నారు తప్ప కాలనీలో తిరగడం లేదని, సమస్యలను పరిష్కరి ంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోకపోవడం తోనే శానిటేషన్ వ్యవస్థ మరింత కుంటుపడిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితులు మారాలంటే చెత్త సేకరణ రోజువారికి జరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమలు వ్యాప్తి చెందకుండా సమగ్రమైన చర్యలు తీసుకోవడం ద్వారా పరిసరాలు మరింత పరిశుభ్రంగా తయారవుతాయని తద్వారా ప్రజల ఆరోగ్యాలు సైతం మెరుగ్గా ఉంటాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**దోమల నివారణపై పట్టించుకోని శానిటేషన్ అధికారులు :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో సకాలంలో శానిటేషన్ పనులు పూర్తి చేయకపోవడంతో శానిటేషన్ లోపించి దోమలు అధికంగా ఉన్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘం పరిధిలోని వార్డులలో పారిశుద్యంను మరింత అభివృద్ధి చేసి పరిసరాలను మరింత పరిశు భ్రంగా ఉంచడం చేత దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ తో పాటు సంబంధి త చర్యల ద్వారా దోమల బెడదను అరికట్టవచ్చని ప్రజలు అంటున్నారు.

## గ్యాక్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు స్వేటర్లు పంపిణీ చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్



వికారాబాద్ ,మేజర్ న్యూస్ (జనవరి 05):
గ్యాక్ (జి వై వై కే- గడ్డం ఎల్లమ ఎల్లయ్య అనసూయ (క్రిష్ణ) మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో బోయినపల్లిలో మున్సిపల్ కార్మికులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చలికాలం రక్షణ కొరకు స్వెట్టర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా అఫ్జల్ బిఅబాని, కార్పోరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారపల్లి కట్టమైసమ్మ
# దేవాలయం ధ్వంసం




మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, “నిత్యం భక్త జనం పూజలు అందుకునే గుళ్లను కొందరు దుర్మార్గులు ఇష్టారీతిన ధ్వంసం చేస్తున్నారు. నారపల్లిలోని కట్టమైసమ్మ ఆలయాన్ని (నవాబులు, సర్దార్లు, వ్యాపారులు) ముసుగులో ఉన్న కొందరు హిందువులు కలిసి కూల్చివేశారు. ఆలయంలో విగ్రహాలను తొలగించి, ప్రజల భయాన్ని పెంచేలా మేకలను వదిలి గుడి ప్రాంగణాన్ని అవమానపరిచారు,” అని తెలిపారు. ఈ ఘటన కోర్టు కేసుల్లో ఉన్న భూమిలో జరిగిందని, ఇష్టారీతిన దేవాలయాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపో తే, బీజేపీ ఈ విషయంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తుంది,” అని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి, జగదీష్ గౌడ్, మహేష్ గౌడ్, జైపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇచ్చేదెప్పుడు
## మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05)ః రైతులకి బాకీ ఉన్న రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ప్రశ్నించారు. మోమిన్ పేట్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు బోర్డులు, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు భరోసా బకాయిలు మొత్తం ఇవ్వకపోతే కాంగ్రెస్ నాయకులు ఊర్లల్లో తిరిగే పరిస్థితులు కూడా లేదని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, మాజీ మర్పల్లి ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు అజీజ్, నాయకులు బైండ్ల బి చ్చన్న నారాయణ రెడ్డి, శ్రీరాములు, ఎల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, నాగన్న, మైపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల శ్రీశైలంకు అభ్యుదయ రైతు పురస్కారం




**పిట్టల శ్రీశైలంను సత్కరిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు.**

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 05): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుశాపూర్ కు చెందిన ప్రకృతి సేద్య రైతు పిట్టల శ్రీశైలంకు అభ్యుదయ రైతు అవార్డు దక్కింది. గుంటూరు జిల్లా వడ్లమూడి లోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఆదివారం రైతు నేస్తం ఫౌండేషన్, విజ్ఞాన్ వర్సిటీ సంయుక్తంగా అభ్యుదయ రైతుల పురస్కారాలు-2025 పేరిట అవార్డులు ప్రకటించగా, ఆ రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజారపు అచ్చెంనాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్ లావు రత్తయ్య, రైతు నేస్తం చైర్మన్ పద్మశ్రీ ఎడవెల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పిట్టల శ్రీశైలంను సత్కరించి ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేసి అభినందించారు.


## స్త్రీ విద్యా వికాసానికి నాంది పలికిన
# మహనీయురాలు సావిత్రిబాయి పూలే



మొదటిపేజీ తరువాయి...
విద్య నేర్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె జయంతి జనవరి 3వ తేదీని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య,యేసురాజు, శ్రీనివాస్, సగ్గు హరిబాబు,సవరపు బయన్న, కంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత భరోసా

★కొల్కులపల్లి బాధిత మహిళకు బికెఆర్ చొరవ, ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో రూ.2.50 లక్షల వైద్యఖర్చుల మంజూరు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05):ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఆపదసమయాల్లో అత్యవసర వైద్యం చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న నిరుపేదల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత భరోసానింపుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాడ్గుల మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా వేలాది మంది పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉడుతల భారతమ్మ అనారోగ్యంతో బాద పడుతూ వైద్యానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వివరించినట్లు తెలిపారు. ఈ మేరకు వివిధ గ్రామాల నాయకులు, భాధిత కుటుంబీకులతో కలిసి ఎమ్మెల్యేకు సమస్యను వివరించిన వెంటనే స్పందించి భారతమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం 2లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసి మంజూరుకు సిఫారస్ చేసినట్లు కిషన్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా బికెఆర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో అత్యవసర వైద్యంతో పాటు ఆధునిక వైద్యం చేయించుకున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు నిధులు మంజూరుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, అండగా నిలుస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితురాలి కుటుంబీకులు ఉడుతల లింగంగౌడ్, వివిధ గ్రామాల నాయకులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# 18వ,25వ డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభం

★ పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్ చిగురింత పారిజాత





బాలాపూర్ మేజర్ న్యూస్ ( జనవరి 05): మెగా డ్రీమ్ సిటీ కాలనీలో మంచినీటి పైప్లైన్లు, ఆర్ వి ఆర్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ ఆర్ వి ఆర్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ పనులను అదేవిధంగా 18వ డివిజన్ మెగా డ్రీమ్ సిటీ కాలనీలో మంచినీటి పైపులైన్లు పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. విచ్చేసిన అతిథులను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు బండారి మనోహర్, ముత్యాల లలితా కృష్ణ, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, విభజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, తిరుమల కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం


– నందిగామ మాజీ ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 05): తెలంగాణలోని గ్రామాలు, తాండాలలో మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు నందిగామ మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్ అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈనెల 4న రాష్ట్ర పంచాయతిరాజ్‌శాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క నందిగామ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడమే ఇందుకు నిదర్శనమని మాజీ ఎంపిపి పేర్కొన్నారు. మండలంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు విచ్చేసిన మంత్రి సీతక్కకు స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలే తెలుపుతున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు ఆదివారం మాజీ ఎంపిపి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కార్యక్రమ విజయవంతానికి కృషిచేసినవారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చెయాలి

ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు రాహుల్ గుప్తా



షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 05 ) :ఆదివారం నగరంలో సామ సరస్వతీ గార్డెన్లో జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చందు రాహుల్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరాల పూర్ణచందరుప్తా, చొక్కంపేట రాకేష్ గుప్తా . యాచం నవీన గుప్తా, జిల్లా మహా సభ ఉపాధ్యకులుగా గడ్డం రమేష్ గుప్తా, నర్సింహులుగుప్తా, వెంకటరమణుగుప్తాలచే సం మం: రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, ఆర్యవైశ్యుల్లో ధనవంతులే కాదు, పేదలు కూడా ఉన్నారన్నారు. ఆర్యవైశు ్యల అభివృద్ధికి తమవంతు కృషి చేసా మన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సాయిరాంగుప్తా, వృషగుప్తా, బస్వరాజ్ గుప్తా, కిషోర గుప్తా, వెంకటేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, మదన్ గుప్తా, రామ్మోహన్ గుప్తా. రాఘవేందర్ గుప్తా,తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ సహకార బ్యాంకును బోడకొండలో ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేత
- కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 05) : రైతులకు సొసైటీ సేవలను అందుబాటులోకి తేవడం కోసం మండలంలో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ సహకార బ్యాంకును బోడకొండలో గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మహిళ జిల్లా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ ఆధ్వర్యంలో బోడకొండ, ఎల్లమ్మతండా, లోయపల్లి, అంబోత్ తండా చీదేడ్, దాద్‌పల్లి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే స్పందించి వెంటనే జిల్లా డిసిఓ కు ఫోన్‌లో వివరించారు. లోయపల్లి నుండి దాద్‌పల్లి వరకు గ్రామాల్లో ఎక్కడ అనుకూలంగా ఉందో పరిశీలించి బ్యాంకును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు నాయక్, లోయపల్లి కాంగ్రెస్ నాయకులు మిద్దె శ్రీనివాస్ గౌడ్, కారింగ్ జంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్, గుండెమోని మల్లేష్, చీదేడ్ మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, సపావట్ శ్రీధర్ నాయక్, నర్సింగ్ శేఖర్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాందాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

★ యువజన నాయకుడు ఎగిశెట్టి నరేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 05): క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతాయని మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్, యూత్ అధ్యక్షులు ఎగిరిశెట్టి అన్నారు. మండలంలోని బాచుపల్లి బీపీఎల్ 7 జీజన్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎంపీటీసీ సురేష్, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, యువజన నాయకుడు ఎగిరిశెట్టి నరేష్‌లు కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో యువకులు క్రీడలో రాణించాలని, క్రీడలు శారీర క, మానసిక ఉల్లాసాలు కలుగుతాయని, క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు.మొదటి బహుమతి 12 వేలు, రెండవ బహుమతి 8 వేల రూపాయలు, క్రీడాకారులకు టీషర్ట్స్ ఎగిరిశెట్టి నరేష్ సహకారం అందించారు. కార్యక్రమంలో చెవులపల్లి కృష్ణ, దువ్వాసి నర్సింహ, ఎగిరిశెట్టి రాజు, క్రీడాకారులు, ఆర్గనైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను కాలిస్తే రూ.5000 జరిమానా

★చెత్తను కాల్చి కాలుష్యం పెంచొద్దు: మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 05):బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చి కాలుష్యం పెంచొద్దని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది ప్రజలని కోరారు. జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రభుత్వ పత్రికను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి పురపాలిక ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్తను కాల్చితే రూ.5000వేల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. చెత్తను కాల్చడం వలన హానికరమైన విషవాయులు వెలువడి, వాటి గాలిని పీల్చుకోవడం వలన శ్వాసకోశ సంబంధిత రోగాలు వస్తాయని, వృద్ధులు, చిన్నారులకు ప్రమాదం పొంచి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కాజా మొయిజుద్దీన్, పర్యావరణ అధికారి ఎం శ్రీనివాస్, త్రివేణి, బాలమణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే ద్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

● ఈ నెల 26నుండి రైతుల ఖాతా ల్లోకి రైతు భరోసా నిధులు జామ ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వారి అభివృద్దే ద్యేయంగా పనిచేస్తుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు, ప్రతి రైతు ఖాతా లొ ఈ నిధులు జమ కానున్నట్లు ఆయన చెప్పారు. తాండూరు పట్టణ సమీపంలోనీ హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ఆదివారం నాడు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ పండు చెక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా నిధులతో పాటు తెల్ల రేషన్ కార్డులు కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి రైతుకు ఏడాదికి పన్నెండు వేల రూపాయలు జమ చేయనున్నట్లు తెలిపారు. పది ఏళ్ల నుండి గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలెదు అని ఇప్పుడు తామ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది అని పేర్కొన్నారు. గత పాలకులు రాష్టాన్ని అదో గతి పాలు చేశారు. అని ఎమ్మెల్యే మండి పడ్డారు ఆర్థిక పరిస్థితి దివాళా తీసిన సీఎం రేవంత్ రెడ్డి అన్నీ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. తమ ప్రభుత్వం లొ ప్రతి ఒక్కరికి భరోసా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, యాలాల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, కోట్ పల్లీ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ నారాయణ రెడ్డి, నేతలు దార సింగ్, నర్సి రెడ్డి, మల్లేశం, గోపాల్, చంద్ర శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# కోర్టు ఆదేశాల మేరకే సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్

అధ్యక్షుడిగా బాధ్యతలు కొనసాగిస్తాం – బెజ్జంకి హరిప్రసాద్ రావు




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 05) : కోర్టు ఆదేశాల మేరకు సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తను తన ప్యానల్‌లో గెలుపొందిన సభ్యులం కార్యాలయానికి వచ్చి బాధ్యతలు చేపట్టడం జరిగిందని బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ అసోసియేషన్ కార్యలయంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 22న టౌన్ షిప్ అసోసియేషన్ ఎన్నికలలో తను అధ్యక్షుడిగా గెలుపోందినట్లుగా ముగ్గిరితో కూడిన ఎన్నికల కమటీ అధికారులు ప్రకటించి, సిర్టఫికేట్లు ప్రధానం చేసినప్పటికి ఎన్నికల కమిటీలో ఇద్దరు సభ్యులు ఏకపక్షంగా ఓటమి చెందిన భరత్ కుమార్‌కు అనుకూలంగా వ్యవహరించి డిసెంబర్ 29న చెల్లని ఓట్లను చెల్లుబాటు చేసి సదర్ భరత్ కుమార్ గెలుపోందినట్లు ప్రకటించడంపై కోర్టుకు వెళ్ళగా కోర్టు స్టే ఇచ్చిందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తన గెలుపుకు సహకరించిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, దాసరి శంకర్, ఇతర పెద్దలందరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం సభ్యులు, టౌన్ షిప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు

# ఆసక్తి కలిగిన జట్లు ఎంట్రీ చేసుకోవాలి

● శ్రీ పాంబండ ర్రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి



కుల్కచర్ల, మేజర్ న్యూస్( జనవరి 05)ః సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ దరఖాస్తుల ఆహ్వానం ఆహ్వానిస్తున్నామని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీపాంబండ దేవాలయంమాజీ చైర్మన్ జనుపలశుక్లవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి స్మార్తక వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్ల, మహబూబ్‌నగర్ జిల్లా చెందిన క్రీడాకారులు వాలీబాల్ టోర్నమెంట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొనే జట్లు ఈనెల13వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలని మొదటి బహుమతిగా రూ.25000 రెండో బహుమతిగా రూ.15000 మూడో బహుమతిగా రూ.7500 నాలుగో బహుమతి రూ.5000 నిర్వహించామని ఆయన తెలిపారు. ఎంట్రీపీ రూ:300 చెల్లించి వేలు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాల కోసం 8106916515, 9381557413, 9490728512, 7674839891 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

# తెలంగాణకే తలమాణికం పీర్జాదిగూడ కార్పొరేషన్

● అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం
● మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



22వ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05)ః తెలంగాణకే తలమాణికంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మారిందని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పలు డివిజన్ల 11.12.13.22 వార్డలో రూ. 3కోట్ల 10 లక్షల నిధులతో డ్రైవేజీ.సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఆదివారం మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి.డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్.స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని అన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ పలు అభివృద్ధి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు. డి. ఈ సాయినాథ్ గౌడ్. పలు డివిజన్ల స్థానిక కార్పొరేటర్లు. కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, డివిజన్ల సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు. యూత్ సభ్యులు, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాకు ఆమోద ముద్ర హర్షనీయం

● యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు



కొడంగల్, జనవరి 5 (మేజర్ న్యూస్): భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షనీయమని యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయంలో నిర్వహించిన కెబినెట్ సమావేశంలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీతో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖల్లో 588 కారుణ్య నిమామకాలకు కెబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు.

## సీఆర్పీఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా

# తాళ్ళపలి రమేష్ గుప్తా నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి (సీఆర్పీఎఫ్ఐ) ప్రత్యేక కార్యవర్గ కమిటీ సూచనల మేరకు తాళ్లపల్లి రమేష్ గుప్తా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఆర్పీఎఫ్ఐ అధ్యక్షులు రవికుమార్ ఆదివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ జహెదా బేగం, ప్రధాన కార్యదర్శి జాంలాల్ నాయక్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, కార్యక్రమ నిర్వాహక కార్యదర్శి గోపినాయక్, కార్యదర్శి నర్సింహ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ఐ చట్టం (Regd. No. 87 of BKIV19) ప్రకారం, వినియోగదారుల హక్కుల రక్షణలో తాళ్లపల్లి రమేష్ గుప్తా కీలక పాత్ర పోషించనున్నారు. అంతేకాక, సభ్యత్వ సంఖ్య టీఎస్–24–25 కేటాయించబడింది. వినియోగదారు ల సమస్యల పరిష్కారానికి తన సేవలను అందించాలని ఆయనకు బాధ్యతలు అప్పగించారు.వినియోగదారుల హక్కుల కోసం సీఆర్పీఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుంటుంది, అని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజయ్ హోమ్స్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..

● మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి



నీటి సంపును పరిశీలిస్తున్న మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 05)ః శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామం లోని ప్రజయ్ హోమ్స్ కాలనీలో మంచినీటి సరఫరా సమస్యతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి వెంటనే స్పందించారు. ఆదివారం గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ తో కలిసి కాలనీ పర్యటన చేసి సమస్యల్ని దగ్గరగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచినీటి సమస్య త్వరగా పరిష్కారానికి తన సొంత డబ్బులతో మోటార్ కొనుగోలు చేసి అందజేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇతర సమస్యలు ఉంటే కూడా వాటిని నా దృష్టికి తీసుకురావాలని, నా సొంత డబ్బులతో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాను, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుంకి బిక్షపతి, వీరయ్య గౌడ్, తుంకి రమేష్, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# మల్లికార్జున నగర్ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జనవరి 05): మల్లికార్జున్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ రామోజీ అమితా శ్రీశైలం చారి ఆధ్వర్యంలో మల్లికార్జున్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అందరికి సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కేవలం ఐదు సంవత్సరాలలో ఈ డివిజన్ కి సుమారు నాలుగు నుండి ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇక్కడ పూర్తిగా డ్రైనేజీ లేకుండా డివిజన్లో ప్రణాళికలతో ఈ డివిజన్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. విచ్చేసిన అతిథులను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మనోహర్, శివ, గిరి ముదిరాజ్, భాను, డివిజన్ కాలనీవాసులు, కృష్ణంరాజు, వెంకట్రావు, శశిధర్ రావు, జగదీశ్ చారి, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యులకు సంఘం తరపున సహాయ సహకారాలు అందించాలి

### – ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు గంప వెంకటేష్ గుప్తా

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 05): గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఆర్యవైశ్యులను సంఘం తరపున సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని ఆర్యవైశ్య సంఘం రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. ఆదివారం హైదరాబాదులోని చంపాపేట్ సామ సరస్వతి గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తాను హాజరైనట్లు, ప్రమాణస్వీకారం అనంతరం జరిగిన కార్యక్రమంలో తాను మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిజమైన నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి ప్రోత్సహించి సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా వ్యాపారం నిర్వహించుకునేందుకు బ్యాంకుల ద్వారా షూరిటీ లేకుండా రుణాలు అందించాలని కోరానని వివరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి వనపర్తి బద్రీనాథ్ గుప్తాలను తెలంగాణ రాష్ట్ర



ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగిందని గంప వెంకటేష్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గుప్త, యాచారం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, వాసవి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పొద్దుటూరు శ్రీను, నాయకులు గణేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

# ఇచ్చిన మాట తప్పితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు క్షమించరు

**▶▶ యేటా రూ.15వేల రైతుభరోసా ఇస్తామని రూ. 12వేలకు కుదించడం ఎంతవరకు సమంజసం**

**▶▶ 4వ విడత చేసిన రైతురుణమాఫీ నిధులు నేటికి బ్యాంకుల్లో జమకాక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు**

**▶▶ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి : మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05):అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులందరికి ప్రతియేటా ఎకరాకు 15వేల రూపాయల చొప్పున రైతుభరోసా చె ల్లిస్తామని, 2లక్షల రూపాయలలోపు పంట రుణాలన్ని మాఫీ చేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యేదాది పాలన పూర్తయినా నేటికి రైతుభరోసా ద్వారా ఒక్క రూపాయి కూడ చెల్లించలేకపోగా 2లక్షల రుణమాఫీ సైతం పూర్తిస్థాయిలో అమలుకాలేదని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల్లో ప్రధానంగా రైతుభరోసా ద్వారా ప్రతి ఎకరాకు 7500 రూపాయల చొప్పున రెండు పంటలకు 15వేల రూపాయలిస్తామని, నేడు ఎకరాకు 6వేల చొప్పున 12వేలే చెల్లిస్తామనడం హాస్యాస్పదంగా వుందన్నారు. అంతేగాకుండ రైతురుణమాఫీని పూర్తిస్థాయిలో చేశామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికి 4వ విడత రుణమాఫీకి సంబంధించిన నిధులు నేటికి బ్యాంకుల్లో జమకాక అన్నదాతలు పడిగాపులకే పరిమితమై బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రైతులకిచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి, లేనిపక్షంలో కాంగ్రెస్‌ను రైతులెదరు క్షమించరని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ పేర్కొన్నారు.

# మార్కెట్‌కమిటి చైర్మన్‌కు ఘనసత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 05): కడ్తాల్ మండలం టాక్‌రాజుగూడ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ్మముదిరాజ్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా నాయకులు, సాయిచందన మినరల్స్ అధినేత ఇ.బాలరాంనాయక్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని మార్కెట్ కమిటి చైర్మన్ ఇంటి వద్ద యాటగీత నర్సింహ్మముదిరాజ్ దంపతులను డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన వివరించారు. సత్కరించినవారిలో టాక్‌రాజ్‌గూడ కాంగ్రెస్ నాయకులు బీమా నాయక్, జగన్ నాయక్, బాలు నాయక్, బీమ్లా, లాలూ, బలరాం, కిషన్ తదితరులు ఉన్నట్లు బాల్‌రాంనాయక్ చెప్పారు.

# ప్రజలు అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

### – పర్యావరణ, సామాజికవేత్త నరేందర్‌బాబులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పర్యావరణ, సామాజికవేత్త నరేందర్‌బాబు అన్నారు. ఆదివారం అగ్ని ప్రమాదాలు, నివారణ వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రతి బహుళ అంతస్థులలో లిఫ్ట్ ప్యానెల్ బోర్డులు ఉంటాయన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం, అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అదుపు చేయడానికి మంటలు ఆర్పే యంత్రాలను కలిగి ఉండాలని సూచించారు. అగ్నిప్రమాదాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. నరేందర్‌బాబు అగ్నిని ఆర్పే యంత్రం గురించి వివరించి ఆలీవ్ ట్రీ అపార్టుమెంట్‌లో పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహాశీష్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# డోకూరి నరేందర్ రెడ్డికి నివాళులు అర్పించిన సుంకిరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 05):మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం టాస్క్ సీఈవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. ప్రభాకర్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయన నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకట్రాం రెడ్డి, నరేందర్ గౌడ్, రచ్చ శ్రీరాములు, మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు రాజశేఖర్, ఇమ్రాన్ బాబా, సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, దాస్ నాయక్, బాలు నాయక్, విజయ్ లతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ దేవాలయ నిర్మాణానికి రూ. 20101ల విరాళం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 05): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మించే మైసమ్మ దేవాలయానికి ఇదే గ్రామానికి చెందిన తెలుగు సినిమా సెట్టింగ్ ఆర్ట్ డైరెక్టర్ జంగిలి యాదయ్య 20వేల 101 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు ఆదివారం నూతనంగా నిర్మితమవుతున్న అమ్మవారి ఆలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 20వేల 101 రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణానికి తనవంతు తోడ్పాటునిస్తున్నట్లు తెలిపారు. మైసమ్మ దేవత అనుగ్రహంతో గ్రామస్థులంతా సుఖికంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆలయ నిర్మాణ పూర్తికి గ్రామస్తులు, దాతలు తోడ్పాటునందించాలని జంగిలి యాదయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీకి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి5) : నూతన సంవత్సర సందర్భంగా చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డిని ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి, దామరిగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

### బీజేఎంసీలో శిశుమందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : బండ్లగూడ శిశుమందిర్ పాఠశాలకు చెందిన 1999–2000 సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అజీజ్‌నగర్ నాగిరెడ్డిగూడ ప్రాంతంలోని బిగ్ బే రీట్రీట్‌లో విద్యార్థులంతా సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన దాదాపు 150 మంది విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన 35 మంది ఉపాధ్యాయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను, తాము చేసిన అల్లరి పనులను జ్ఞాపకం చేసుకున్నారు.

## యశోద హాస్పిటల్‌లో కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 05)ః దోమ మండలపరిధిలోని గుండాల తండాలో ఇటీవల జరిగిన దాడిలో గాయపడిన గుండాల తండాకు చెందిన చందర్ నాయక్ హైదరాబాద్ నగరంలోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి. దోమ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల రామచంద్రారెడ్డి తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా చందర్ నాయక్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని ఓదార్చారు.

## ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

● బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్



నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్‌నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 05)ః కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో హామి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల ఆరుగ్యారెంటీలను అమలు కావడం చేతకావడం లేదని అసెంబ్లీలో క్షమాపన పత్రం రాసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. కృష్ణయ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రం లో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కమిటీని నిర్వహించడం జరిగిందని వికారాబాద్ ఎమ్ ఎస్ పి సీనియర్ నాయకులు గుట్టకింది రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల ఇన్చార్జి చిట్టి గిద్ద కిష్టయ్య మాదిగ, మండల సీనియర్ నాయకుల ఆధీనంలో కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులు సుధాకర్,అధికార ప్రతినిధి నర్సింలు, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల నాగేష్, లక్ష్మ గళ్ళ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రకాష్, కార్యదర్శి బట్ట ఈశ్వర్, కొల్లిమల్ల శ్రీనివాస్, కోశాధికారి మాదిగ వెంకటేష్, ప్రచార కార్యదర్శి బాల మణిరాజ్,మాదిగ శివ, కార్యవర్గ సభ్యులు గాలకుర్తి రమేష్,శ్రీనివాస్,మోత్కుపల్లి శ్రీనివాస్, దోరేటి హరేందర్, గౌరవ సలహాదారులు నక్క శేఖర్, మర్పల్లి దేవయ్య, ఎం రామచంద్రయ్య, ఎం పరమానందం నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రత్నం, మాజీ సర్పంచ్ దేవయ్య ,బుచ్చయ్య పరమానందం, తదితరులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప కాలనీకి ఆర్టిసి బస్సుల సేవలు ప్రారంభించిన పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 05) : పోచారం మున్సిపాలిటీ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీ నుండి సికింద్రాబాద్ ఆర్టిసి బస్సు సేవలను ఆదివారం స్థానిక కౌన్సిలర్, టిపీసీసీ మాజీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర గౌడ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలగోని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాసం ఉంటూ ఉద్యోగాలు, చిరువ్యాపారాలు, ఇతర పనులు చేసుకుంటున్న పేద మధ్యతరగతి ప్రజల రావణ ఇబ్బందులను గుర్తించి టిపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సహకారంతో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి స్థానికి ప్రజల సమస్యలను వివరించడంతో స్పందించి రాజీవ్ గృహకల్ప నుండి సికింద్రాబాద్ వరకు ప్రతి రోజు ఉదయం నాలుగు ట్రిప్పులు, సాయంత్రం నాలుగు ట్రిప్పులు ఆర్‌టిసి బస్సులు నడిపించే విధంగా సంబంధిత అధికారులు ఆదేశించడం వెంటనే అధికారులు బస్సులను ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. ఆర్‌టిసి బస్సుల రాకపోకలతో రాజీవ్ గృహకల్ప ప్రజల



ఆర్‌టీసీ బస్సు సేవలను ప్రారంభించిన కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్.

రావణ వ్యస్థ మెరుగుపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉల్లెంగల బలరాం, దేవేందర్, యు.వెంకటేష్, చలపతి రాజేందర్ నాయక్, జాఫర్ హుస్సేన్, బి.రాజేందర్ నాయక్, ఐలయ్య, ఎం.పద్మావతి, మధురావతి, రేణుక, గణేష్, భద్రు నాయక్, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం

● కోనాపూర్‌లో ఐదు లక్షలతో సిసి రోడ్డు పనులు పూర్తి

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ వెంకటేష్, రాజు గౌడ్



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః

(ఎంజీ ఎన్ ఆర్‌ఈజీఎస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి సహకారంతో చెన్‌గేష్ పూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం కోనాపూర్ లో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను నిర్మాణం చేపట్టినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆర్.వెంకటేష్, రాజు గౌడ్, ఆర్.వెంకటయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి సహకారంతో మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా శ్రీకాంత్ రెడ్డి ఇంటి నుండి బోనమ్మ గుడి వరకు నాణ్యమైన సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని సీసీ రోడ్డు వేసే సమయంలో పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి వేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

● హాజరైన నాథం గౌడ్, బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు వేముల నాథం గౌడ్ అధ్యక్షత వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడ కులస్తులు సమిష్టిగా ఉండి తమదైన శైలిలో ప్రజాప్రతినిధులుగా విజయం సాధించాలని నాథం గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొడిగే ఉదయ్ రాజ్ గౌడ్, నాగభూషణం గౌడ్. బత్తుల సత్యనారాయణ, పలుసం శంకర్ గౌడ్, లోడే చంద్రయ్యగౌడ్, పల్లే మైసయ్యగౌడ్, కోటి లక్ష్మణ్, జల్ల బిక్షపతి, సత్యంగౌడ్, పల్లె అమృతంగౌడ్, మల్లేశం గౌడ్. విజయ్ గౌడ్. వి. భాస్కర్ గౌడ్. ఎం. శ్రీనివాస్ గౌడ్. బత్తిని ముత్యాలుగౌడ్, పబ్బతి బాలరాజుగౌడ్, విజయ్కుమార్ గౌడ్, ఎం. రమేష్ గౌడ్ తదితర గౌడ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కొడంగల్, జనవరి 5 (మేజర్ న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతులకు రైతు భరోసా అందించలేదని ఆరోపించారు. రైతు బంధు కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ. 12వేలు ఇస్తామని ప్రకటించడం సరైంది కాదన్నారు. అదే విధంగా రూ. 2లక్షలు మాఫీ కాని రైతులకు రుణమాఫీ చేయాలన్నారు.

### నేడే పెద్దేముల్ మండల కేంద్రంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం

● ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

● కాంగ్రెస్ పార్టీ నేత లొంకనర్సిములు పిలుపు



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05)ః తాండూరు నియోజకవర్గం మండల కేంద్రమైన పెద్దేముల్‌లా నేడు సోమవారం నాడు ఉచిత కంటి శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ శిబిరన్ని తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంకా నర్సిములు ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఎల్ ఎన్ ఆర్ యువ సేన ప్రతినిధులు ప్రతి గ్రామంలో ప్రచారన్ని చేసి అన్నీ ఏర్పాట్లు చేశారు. ఈ శిబిరం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం వరకు కొనసాగనుంది నర్సిములు ఆధ్వర్యంలో ఇంతకు ముందేమండలం లోని ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. ఎల్ ఎన్ ఆర్ యువ సేన ఆధ్వర్యంలో శంకర కంటి అస్పత్రి సౌజన్య మ్ తో జిల్లా అందత్వనివారణసంస్థ సోంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లా అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు లొంకా నర్సిములు పేర్కొన్నారు. ఈ శిబిరం ను విజయవంతం చేయాలి అని నర్సిములు కోరారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియమ్మ గుడి నిర్మాణానికి రూ. 31 వేయి విరాళం



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియమ్మ తల్లి గుడి నిర్మాణానికి మందిపాల్ గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోకటం శివశంకర్ రూ. 31 వేయిల రూపాయలు విరాళంగా మక్త వెంకటపూర్ గ్రామస్తులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ మరియమ్మ ఆశీర్వాదాలు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,కమిటీ సభ్యులు రవికుమార్,రాజ్ కుమార్,లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి తమ్ముడు చామకూర గోపాల్ రెడ్డి A7

**● రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీఎంఆర్ కళాశాల విషయంలో ఇద్దరు అరెస్ట్ ● విద్యార్థినిలు స్నానం చేస్తుండగా చూసేందుకు ప్రయత్నించాం ● పోలీస్ విచారణలో నిజాన్ని ఒప్పుకున్న నిందితులు ● పోక్సో చట్టంలోని పలు సెక్షల కింద ఏడుగురిపై కేసు నమోదు ● A1నందకిషోర్, A2 గోవింద్ కుమార్, A3 కేవి ధనలక్ష్మి, A4 అల్లం ప్రీతి రెడ్డి, A5 వరాహబట్ల అనంత్ రెడ్డి, A6 మదిరెడ్డి జంగారెడ్డి, A7 చామకూర గోపాల్ రెడ్డి**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 5) : గత గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ విద్యను అభ్యసించిన అనంతరం వారు ఉంటున్న హాస్టల్ గదిలోని బాత్రూంలో స్నానాలు చేస్తుండగా చూసేందుకు ప్రయత్నించామని బీహార్ రాష్ట్రానికి చెందిన నందకిషోర్, గోవింద్ కుమార్ లు పోలీసుల విచారణలో ఒప్పుకోవడంతో వారిద్దరిపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మేడ్చల్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలు బాత్రూంలో ఉండగా వీడియో రికార్డ్ చేశారని వచ్చిన ఆరోపణలతో సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం ఆ కళాశాల విద్యార్థినిలు, విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకుల ఆందోళనలతో దద్దరిల్లింది. అయితే ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పోలీసులు సీరియస్ గా విచారణ జరిపి పైన తెలిపిన ఏడుగురి వ్యక్తులపై ఫోక్స్ చట్టం కింద పలు కేసులను నమోదు చేశారు. బీహార్ కు చెందిన నందకిషోర్, గోవింద్ కుమార్, హాస్టల్ వార్డెన్ కే.వి ధనలక్ష్మి, అల్లం ప్రీతి రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వరాహబట్ల అనంతనారాయణ, కళాశాల డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి,




కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు. కళాశాల విద్యార్థినిలు తమ హాస్టల్ లోని బాత్రూంలో స్నానాలు చేస్తుండగా బీహార్ రాష్ట్రానికి చెందిన నందకుమార్ (20) గోవింద్ కుమార్ (20)లను A1, A2గా చేర్చగా, హాస్టల్ వార్డెన్లు కె.వి ధనలక్ష్మి, అల్లం ప్రీతి రెడ్డిలకు విద్యార్థినిలు సంఘటన వివరాలు తెలిపినప్పటికీ నిర్లక్ష్యంగా వహించినందుకు, కళాశాల ప్రిన్సిపల్ వరహాభట్ల అనంతరెడ్డి, డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి, కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డిలు సంఘటన వివరాలను బహిర్గతం చేయొద్దు అంటూ హాస్టల్ వార్డెన్ల పై ఒత్తిడి తెచ్చినందుకు వారిపై కేసు నమోదు చేశామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నంద్యాల కోటిరెడ్డి పేర్కొన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్, బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్యలను కలిసిన యాలాల బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి



స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కలిసిన దృశ్యం


యాలాల మేజర్ న్యూస్ (జనవరి 05)ః హైదరాబాద్‌లో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లను యాలాల బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ... బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, నిరంతరం కృషి చేసిన వ్యక్తి రాజ్యసభకు ఎన్నికైన తరువాత మొదటిసారి కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గాజుల మన్నన్, అక్కంపల్లి నగేష్ ,రాజు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బీసీ సంఘం నేత ఆర్. కృష్ణయ్య ను కలిసిన దృశ్యం

# బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలుస్తున్న సూర్య దినపత్రిక

**– కడ్తాల్ మండల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు**



క్యాలెండర్‌ను అందుకుంటున్న బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 05): నిజాలను నిర్భయంగా వెలుగెత్తుతూ బడుగు, బలహీనవర్గాల పక్షానా నిలుస్తున్నది సూర్య దినపత్రిక అని కడ్తాల్ మండల తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు అన్నారు. చీకటి కోణాలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వాలకు,



సూర్యదినపత్రిక రిపోర్టర్‌ను అభినందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజలకు వారధిలా పనిచేస్తున్న సూర్య ప్రజల ఆధరాభిమానాలు చురగొంటున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్‌లు వేరు వేరుగా సూర్య కడ్తాల్ మండల పాత్రికేయులు పాత్లావత్ లక్ష్మణ్ చేతులమీదుగా అందుకొని మాట్లాడుతూ పేదల పక్షపాతిగా నిలుస్తున్న సూర్య దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికారం దిశగా బీసీలు ఐక్యతతో ఉధ్యమించాలి



వేధికపై అభివాదం చేస్తున్న అతిథులు, నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 05) : బీసీలు రాజ్యాధికారం దిశగా ఐక్యతతో ఉధ్యమించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఎంఎల్‌సీ తీన్మార్ మల్లన్న, తెలంగాణ మాజీ స్పీకర్ మధుసుధన్ చారీ, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహ్మలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల జేకే కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ.చిరంజీవులు అధ్యక్షతన పంచాయితీ ఎన్నికలలో బీసీల పాత్రపై అవగాహణ సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలు ఓటర్లుగా మాత్రమే మిగిలిపోతున్నామని, ఇక నుండి ఐక్యతగా రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని సూచించారు. సంఘసంస్కర్తలైన జ్యోతిరావుబాయి పూలే, సావిత్రిబాయి పూలేలకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఎంతైన ఉందని, గ్రామాలలో వారి విగ్రహాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుల ఉమా, మాజీ ఐఏఎస్ ప్రభాకర్‌చారీ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అకాడమీలో ఏవీఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాపు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : మురికి వాడలలో పేద విద్యార్థుల కోసం అక్షయ విద్యా ఫౌండేషన్ కృషి చేయడం అభినందించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర పో లీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బీస్ట్ అన్నారు. ఆదివారం ఏవీఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అభిలాస్ట్ బిస్ట్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ కంపెనీ ఎగ్జిక్యూటివ్, టిన్యాబ్ ఎస్పీ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.




# మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 05)ః మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 698 బై 2024 యొక్క సామూహిక ఎన్నికలు నిర్వహించగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఆనంద్‌రావు, ఉపాధ్యక్షులుగా నరహరిశాస్త్రి, హరినాథ్‌రెడ్డి, కర్యదర్శిగా శ్రీనివాస్‌రావు, వర్కింగ్ ప్రసిడెంట్ సీతరామరాజు, కోశాధికారిగా దేవేందర్‌రెడ్డి, ఉప కార్యదర్శులుగా రమేష్, దుర్గారావు, ఆర్గనైజింగ్ కార్యద ర్శులుగా కొండద రామిరెడ్డి, రాజ్‌కుమార్ మరియు కార్యవర్గ సభ్యులుగా నవీన్‌కుమార్, శ్రీనివాస్‌రావు, సంపత్, అప్పలరాజు, సయ్యద్ ఆశిం అహ్మద్‌లు ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జరిపిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి తరువాత బాల్ బ్యాట్మింటన్ టొర్మమెంట్ అందరి సహకారంతో జరపడానికి నిర్ణయించడం జరిగిందని అన్నారు.

# 5 మంది పేకాట రాయులు అరెస్ట్

**● రూ.29070 నగదు, మూడు మొబైల్స్, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం ● ఎస్ఐ అరుణ్ కుమార్**



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్ట్ చేసిన సంఘటన మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. నవాబుపేట ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... విశ్వసనీయ సమాచారం మేరకు ఏక్ మామిడి గ్రామ పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో రావడంతో దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదు మంది అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 29070 నగదు, 3 సెల్ ఫోన్స్,5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- **వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**




వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 05)ః రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో.. ప్రధానోపాధ్యాయులకు ఐడి కార్డు బహుకరణ, క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్‌రెడ్డితో కలిసి చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు వేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అలాగే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన వెంటనే డీఎస్సీ వేసి ఖాళీలను పూరించారు. అలాగే యువతని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లు వేసి ఉద్యోగాలు భర్తీ చేస్తుంది అన్నారు. వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా గౌరవ తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్. హరిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామ్ రెడ్డి, ట్రెజరర్ డి.రాములు, పాండు, సంఘం నాయకులు, సభ్యులు, జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- **ముఖ్య అతిదులుగా పాల్గొన్న పీర్జాదిగూడ నగర మేయర్, డిప్యూటీ మేయర్**



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05)ః
మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మేడిపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి ప్రాంగణంలో అధ్యక్షులు అన్నోజు కృష్ణమాచారి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లు హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలు సమాజానికి చాల అవసరమన్నారు. సంఘ సభ్యులందరూ కలిసికట్టుగా ఉంటె మనక రావాల్సిన పథకాలను సాదించ గలుగుతామని తెలిపారు. అనంతరం కృష్ణచారి మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరణకు పిలవగానే వచ్చిన ప్రజాప్రతినిధులకు,నాయకులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.సంఘం అభివృద్ధి కోసం మీ వంతుగా సహాయసహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి,హనుమాన్ టెంపుల్ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు జంగా చారి,యశారం మహేష్, బొడిగే కృష్ణ,చింతల నర్సింహారెడ్డి,ప్రశాంత్, మనీరం నాయక్, విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘంజిల్లా కోశాధికారి దేవరకొండ పుల్లయ్య చారి, ఉపాధ్యక్షులు వడ్ల యాదయ్య,పోలోజు అయోద్యారాములు, ఉమ్మడోజు యాదగిరి, మోడపల్లి చంద్రచారి,పడకంటి బ్రహ్మచారి,మంచోజు మదనాచారి, మంచోజు నర్సింహ చారి,చక్రాలబ్రహ్మచారి, టి.బ్రహ్మచారి,అన్నోజు గురుమూర్తి చారి, గిర్మాజి ప్రవీణ్,గొట్టిముక్కల లోకేష్ చారి, ఘట్కేశ్వరం వెంకటాచారి, బాణాల శ్రీనివాస్ చారి,తౌడోజు మల్లాచారి, దొంతోజు సత్యనారాయణ, పడకంటి నర్సింహ చారి,నేలకొండ వెంకటా చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు రూ.15 వేలు అని 12 వేలకు తగ్గింపు

- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- **బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్.డీ గాయజ్**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 05)ః
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గాయజ్ తెలిపారు. కాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతుబంధు ఎకరాకు రూ. 15000 ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు.ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ. 15000 ఇవ్వాలని, రూ. 12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు.రైతు బందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఏగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని బిఆర్ యస్ పక్షాన డిమాండ్ చేశారు.6 గ్యారంటీ లు ప్రభుత్వం నెరవేరుస్తామని చెప్పున్న 6 గ్యారంటీ లో కాంగ్రెస్ చేసేది 6 గ్యారంటీ లో ఉన్న సబ్ గ్యారంటీ లు మాత్రమే నెరవేర్చి అన్ని చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. మిగిలిన రైతులకు కావల్సిన రు. 2 లక్షల రుణమాఫీ ఇంక తేల్చకుందనే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. దానితో పాటు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు డిసెంబర్ నెలలో ఇవ్వాల్సిన పెన్షన్ లు ఇవ్వకుండా జనవరిలో ఇచ్చి ఎగగొట్టిందని తెలిపారు. కాంగ్రెస్ రైతుల పక్షపాతి అంటూనే రైతులను, ప్రజలను మోసం చేయడం జరుగుతుందని వివరించారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ నగర ప్రయాణానికి కొత్త దిశ

- ప్రధాని మోదీ చేతుల మీదుగా నేడే ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనవరి 05)ః భాగ్యనగరంలో రద్దీని తగ్గించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. దాదాపు రూ. లు 430 కోట్ల రూపాయలతో నిర్మితమైన ఈ టెర్మినల్ అత్యాధునిక మౌలిక సదుపాయాలతో నిండి ఉంది.

**ప్రత్యేకతలు:**

1. 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులోకి రానున్నాయి.
2. ప్రయాణికుల కోసం ఏసీ, నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టికెట్ కౌంటర్లు లాంటి సదుపాయాలు.
3. ఎయిర్‌పోర్ట్ తరహా రూపకల్పన, విశాలమైన డిజైన్.

50 రైళ్లు వేగవంతమైన రాకపోకలు

ప్రస్తుతం చర్లపల్లి నుండి 25 రైళ్లు సేవలందిస్తున్నా, ఈ టెర్మినల్ ప్రారంభంతో రోజుకు 50 రైళ్లు నడవనున్నాయి. ముఖ్యంగా డిల్లీ, చెన్నై, కోల్‌కతా, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాలకు రైళ్లు ఇక్కడి నుంచే ప్రయాణించనున్నాయి. ఈ టెర్మినల్ ప్రారంభంతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల రద్దీ గణనీయంగా తగ్గనుంది.

**ప్రయోజనాలు ప్రయాణికులకు పెద్ద ఊరట:**



1. ఈ టెర్మినల్ ప్రారంభం సుమారు 50 వేల మంది ప్రయాణికుల ప్రయాణాలను సులభతరం చేయనుంది.
2. ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి.
3. వేగవంతమైన సేవలతో గమ్యస్థానాలకు చేరుకునే సమయం తగ్గుతుంది.

**ప్రధాని మోదీ ప్రారంభం:**

ఈ సోమవారం, జనవరి 6న ఉదయం 10 గంటలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ఈ టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు.



# తెలంగాణలో సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత కలిగి ఉంది

- మహిళలు మెచ్చే సంక్రాంతి
- ఆర్‌బిఓఎల్, ఎం.డి. సరళ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి




వేడుకల్లో పాల్గొన్నాసరళ శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05)ః తెలంగాణ రాష్టంలో సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్ట త కలిగి ఉన్నదని ఈ పండుగ సంబరాలను మహిళలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సతీమణి ఆర్‌బిఓఎల్ ప్యాక్టరీ మేనిజింగ్ డైరెక్టర్ ఐన సరళ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా ముందుస్తుగా ఆదివారం నాడు రెడ్డి మహిళలఆధ్వర్యంలో శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సరళ రెడ్డి మాట్లాడుతూ... మన సంస్కృ తి, సంప్రదాయలను ప్రోత్సహించాలి అని అన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా రెడ్డి సంఘం మహిళలు సరళ శ్రీనివాస్ రెడ్డి నీ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ పండ్ నిధులతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది

- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



చెక్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 5)ః సీఎం రిలీఫ్ పండ్ నిధులతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. తాండూరు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నాడు 98 మందికి సీఎం రిలీఫ్ పండు చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు దార సింగ్, మైపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మార్కెట్ చెర్మన్ బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



- గంజాయి, డ్రగ్స్ అత్యంత ప్రమాదకరం
- ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌కు దూరంగా ఉండాలి
- మంచాల సీఐ మధు
- క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలి
- క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది
- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 05) : యువత అత్యంత ప్రమాదకరమైన డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని మంచాల సీఐ మధు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. మండలంలోని నోముల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో రోజుకొక రకమైన క్రికెట్ బెట్టింగ్ యాప్‌లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఆఫర్స్, బెట్టింగ్ ఫ్రీ అంటూ యువతను ఆకర్షించి వారి జీవితాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ఈ బెట్టింగ్‌లకు అలవాటుపడ్డ వాళ్లు అప్పుల పాలు కావడమే కాకుండా.. చేసిన అప్పులు తీర్చలేక చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు యువకులపై కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి రావుల జంగయ్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎర్ర అశోక్, ఏఎస్ఐ సతీష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, మండల కార్యదర్శి ఆర్ స్వామి, సీపీఎం మండల కమిటీ సభ్యులు పల్లాటి జగన్, మాజీ మండల కమిటీ



సభ్యులు ఎండీ ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్, మాదిగ జేఏసీ మండల ఉపాధ్యక్షులు పల్లాటి యాదగిరి, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు పల్లాటి సుధాకర్, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, కుమార్, కార్యదర్శి ఎర్ర ఆంజనేయులు, నాయకులు చిత్రం నాగరాజు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమలైకి బయలుదేరిన స్వాములు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 05);మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 114 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు వెళ్లారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి అయ్యప్ప స్వాములు ఆదివారం ఉదయం 8:30 నుండి అయ్యప్ప స్వామికి పూజలు ప్రారంభించి, అయ్యప్ప స్వామి భక్తి పాటలు ఆలకిస్తూ ఇరుముడి కట్టుకొని, మామిడిపల్లిలో వెలసిన శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలోని అయ్యప్ప స్వామి 18 మెట్లు ఎక్కి మహాపడి వెలిగించారు. మామిడిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై కి వెళ్తున్న వేల భక్తి పాటలతో ఆధ్యాత్మికత చింతనతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆ ప్రాంతం మారు మ్రోగింది. ఎంతో పవిత్రంగా 41 రోజులు దీక్ష చేసిన అయ్యప్ప స్వాములు, అంత పవిత్రంగా ఇరుముడి కట్టి శబరిమలై అయ్యప్ప స్వామి యాత్రకు బయలుదేరారు. అనంతరం శ్రీ బాల మణికంఠ దేవాలయ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి, కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, గురుస్వాములు జగన్ మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు నిమ్మల




నరేందర్ గౌడ్, ఎడ్ల వాసుదేవరెడ్డి, గుర్జని సుమన్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# శబరిమలై వెళ్లే అయ్యప్పలకు వస్త్ర సంచుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సాహెబ్‌నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి శబరి మలై యాత్రకు వెళ్తున్న అయ్యప్పలకు జాగృతి అభ్యుదయ సంఘం వస్త్ర సంచులను పంపిణీ చేసింది. పంపిణీకి ముఖ్య అతిథిగా హాజరైన వనస్థలిపురం ఎస్.ఐ రవినాయక్ మాట్లాడుతూ కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడం కారణంగానే ప్రాణాంతక వ్యాధులు తెచ్చే కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయని, తాజాగా హెచ్ఎమ్‌పివి వైరస్ గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను పాటించాలని, ప్రకృతి పరిరక్షణ తోనే మన ఆరోగ్యం ముడిపడి ఉందని, ఏటా శబరిమలై యాత్రకు వెళ్లే లక్షలాది అయ్యప్ప స్వాములకు అడవి జంతువులకు అసౌర్యం, అనారోగ్యం దరి చేరకూడదనే ఆలోచనలతో కేరళ అయ్యప్ప దేవస్థాన కమిటి పంబ దగ్గర నుండే కొండ మీదకు ఎటువంటి ప్లాస్టిక్ బాటిల్స్, క్యారీ బ్యాగులు వెళ్లకుండా కట్టడి చేస్తుందని వారి ఈ మంచి ప్రయత్నాన్ని స్థానిక దేవాలయ కమిటీలు కూడా ఆదర్శంగా తీసుకొని కలుష్య రహిత సమాజానికి బాటలు వేయాలన అందుకు భక్తుల సహకారం కూడా ఉండాలన్నారు. వినియోగదారులకు రుచితో పాటు ఆరోగ్యాన్ని ఇవ్వాలనే సదాలోచేనతో ఏక వినియోగ ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా జాగృతి అభ్యుదయ సంఘం వారి మొదటి ముద్ద యాజమాన్యం చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ప్రధ్వీరాజ్ గురుస్వామి తెలిపారు.అయ్యప్ప స్వాముల 40 రోజుల దీక్ష 365 రోజుల ఆరోగ్యానికి బాట కావాలని ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్, పర్యావరణ ప్రేమికులు భావన శ్రీనివాస్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుస్వాములు నాగరాజు, దాస్, సురేష్, ధన్‌పాల్, రాకేష్, కన్నె స్వాములు, అయ్యప్పలు, సాయి, ఉపేందర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ నైజం: షర్ఫుద్దీన్ హమీద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 05):నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని మరోసారి రుజువు అయ్యిందని జల్ పల్లి మునిసిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ అన్నారు. ఎన్నికలకు ముందు రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్, అధికారంలోకి వచ్చాక కోతలు పెట్టి కొన్ని లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టిందన్నారు. 16.65 లక్షల రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదని, రైతులకు పెట్టుబడి సాయం ఎకరాకు 15000 ఇస్తామని నమ్మబలికి, ఓట్లు దండుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు యూటర్న్ తీసుకొని నిధులు లేవనే సాకుతో 12 వేలకు కుదించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివాలాతనానికి నిదర్శనం ఈ రైతు భరోసా అని, 2024 సంవత్సరానికి గాను రైతు భరోసాని వేయలేదని మండిపడ్డారు. రైతుల ఆత్మగౌరవంతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న సర్పంచ్ ఎన్నికల్లో రైతులు గోరి కట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు షర్ఫుద్దీన్ హమీద్.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి సురేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ఎనాయకులు పోలిశెట్టి సురేష్‌గుప్త ఆర్యవైశ్య సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులై ఆదివారం ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద శ్రీనివాస్‌గుప్త తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్ సామ సరస్వతి గార్డెన్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని సంఘం పెద్దల సమక్షంలో చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి సురేష్‌గుప్తతో పాటు కాసుల ఓంకారం, కార్యదర్శులుగా ఆలంపల్లి వెంకటేశ్వర్లుగుప్త, రాచమల్ల అఖిల్, దుగ్గి శ్రీనులకు మాడ్గుల మండలం నుండి జిల్లా నూతన కార్యవర్గంలో అవకాశం దక్కినట్లు శ్రీనివాస్‌గుప్త తెలిపారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అనూషకు ఉప్పల అభినందనలు

★అనుషను సన్మానించి అభినందించిన ఉప్పల వెంకటేష్ మంజుల దంపతులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్(జనవరి 05):మండల కేంద్రానికి చెందిన సంఘనమోని అనూష ఇటీవల జరిగిన ప్రభుత్వ ఉద్యోగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించింది. ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో కానిస్టేబుల్ ఫిజికల్ ట్రైనింగ్ పొంది, కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సందర్భంగా తలకొండపల్లి జెడ్పిటిసి, మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అమ్మాయిని అభినందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అనూషను వెంకటేష్ ఆయన భార్య మంజుల దంపతులు కలిసి శాలువాలతో సన్మానించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ యువతకు, నిరుపేదలకు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగిల్ల జగన్‌కు పండుగ సాయన్న సేవా పురస్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 05): ఆమనగల్లు మున్సిపాలిటికి చెందిన బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు నాగిల్ల జగన్‌కు పండుగ సాయన్న సేవా పురస్కారం దక్కింది. ఈ మేరకు ఆదివారం హైద్రాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు శివరామచంద్రన్ చేతుల మీదుగా నాగిల్ల జగన్ పండుగ సాయన్న పురస్కార అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచి దాన ధర్మాలు చేసిన నాయకుడిగా పండుగ సాయన్న చరిత్రకెక్కినట్లు తెలిపారు. బడుగ, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడి అండగా నిలిచిన ఆయనను యువతరానికి స్ఫూర్తిదాయకమని జగన్ కొనియాడారు. ఈ పురస్కార కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు బ్రహ్మయ్య, శ్రీనివాస్,చంద్రశేఖర్, లక్ష్మీపతి, సంపత్, నర్సింహ్మారావు, చైతన్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నట్లు నాగిల్ల జగన్ తెలిపారు.

# ప్లీజ్.. హెల్మెట్ ధరించండి...

- బరువు కాదు... బాధ్యతని గ్రహించండి
- తలకు గాయాలై ప్రాణాలు కోల్పోతున్న వాహన చోదకులు
- రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి...
- ప్రాణాపాస్థితిలో మరొకరు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బుల్లబ్బాయి, లావణ్య, కూతురు హర్షిత దేవి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దృశ్యం

మేడ్చల్,మేజర్ న్యూస్ (జనవరి 5) :ఏటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. పదుల సంఖ్యలో మరణాలు చోటు చేసుకుంటున్నాయి. ఎంతోమంది క్షత గాత్రులుగా మారుతున్నారు. రోడ్డు ప్రమాదాలలో తలకు గాయాలై మరణించిన వారే అధికంగా ఉంటున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్ నివేదికలు వెల్లడయింది. ప్రతి రోజు హెల్మెట్ వాడడంతో తల వెంట్రుకలు రాలిపోతున్నారని, బట్టతల వస్తుందని, తల వేడికి గురవుతుందని ద్విచక్ర వాహన చోదకులు శిరశాస్త్రానాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులతో వెళుతుండగానే కొంతమంది సెల్ ఫోన్లో మాట్లాడడం, ఒంటి చెయ్యితో డ్రైవింగ్ చేయడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. నేటి యువత వేగానికిచ్చిన విలువ ప్రాణాలకు, హెల్మెట్ ధరించేందుకు ఇవ్వడం లేదు. ప్రాణం విలువను హెల్మెట్ ఖరీదుతో పోల్చగలమా, హెల్మెట్ పెట్టుకోకుండా

నిర్లక్ష్యం వహిస్తే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. వీరిలో యువత ఎక్కువగా ఉంటున్నారు. ఈ నిర్లక్ష్యాన్ని ఇక ఉపేక్షించేది లేదంటూ ట్రాఫిక్ శాఖ రంగంలోకి దిగింది. మోటారు వాహన చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని గట్టి సందేశం వాహనదారులందరికీ వాహన చెకింగ్ రూపంలో తెలియజేస్తున్నారు.

**హెల్మెట్ భారంగా భావిస్తున్న వాహనదారులు:**

హెల్మెట్ ఎక్కువ సేపు పెట్టుకోవడం వల్ల చెమట చేరి జుట్టు పాడైపోతుందని ద్విచక్ర వాహనదారులు భయపడుతుంటారు. తలపై బరువుగా ఉన్నట్లు ఫీల్ అవుతారు. నాణ్యత ప్రమాణాలు లేని హెల్మెట్ వల్ల ఈ సమస్య ఉంటుంది. కాస్త ధర ఎక్కువైనా నాణ్యత కలిగిన హెల్మెట్ ని కొనుగోలు చేస్తే ఆ ఇబ్బంది ఉండదు. హెల్మెట్ కు బట్టతలకు ఎటువంటి సంబంధం లేదని నిపుణులు చెప్పే మాట. ఐఎస్ఐ మార్కు నాణ్యమైన హెల్మెట్ను కొనాలి. సరైన వెంటిలేషన్ ఉన్న తలకు తగిన సైజును ఎంపిక చేసుకోవడం వల్ల సౌకర్యంగా ఉంటుంది. హెల్మెట్ పెట్టుకోవడం బరువు కాదు. బాధ్యతని పదే పదే గుర్తుచేసిన ఫలితం అంతంత మాత్రంగా కూడా లేదు. ప్రస్తుతం హెల్మెట్ల చెకింగ్ సంబంధిత అధికారులు విస్తృతంగా చేస్తున్నారు. హెల్మెట్ పెట్టుకో ప్రాణాలు కాపాడుకో అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి.

**రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి :**

మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నివసిస్తున్న చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి జరిగిన ప్రమాదం విషయంలో పరామర్శించడానికి వెళ్తున్న సమయంలో సాగి బుల్లబ్బాయి, సాగి లావణ్య, సాగి హర్షిత దేవిలు మృతి చెందగా సాగి సిద్దేశ్వర్ ను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం పట్టణంలోని ఆస్పత్రికి తరలించిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లాకు చెందిన



గాయపడిన బాలుడు సిద్ధేశ్వర్ ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి తెలుసుకుంటున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ

సాగి బుల్లబ్బాయి, సాగి లావణ్య దంపతుల కూతురు సాగి హర్షితా దేవి, కుమారుడు సాగి సిద్ధేశ్వర్ నగరంలోని ఉప్పల్‌లో గల సౌత్ స్వరూప్ నగర్లో నివాసం ఉంటూ బుల్లబ్బాయి ఉదయం పూట తన వాహనంపై ఇడ్లీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. బుల్లబ్బాయి చిన్ననాటి మిత్రుడు కాగా అతని భార్య చేతి గాయం కావడంతో వారిని పరామర్శించేందుకు ఉప్పల్ నుండి మేడ్చల్ వైపు తన టీఎస్08ఈటీ 3102 అనే నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎన్ఎల్01ఏఈ 8035 అనే నెంబర్ గల కంటైనర్ వాహనం ఢీకొట్టడంతో బుల్లబ్బాయి (37), సాగి లావణ్య(32), సాగి హర్షిత దేవి(8) ఘటన స్థలంలోనే మృతి చెందగా సాగి సిద్దేశ్వర్(6) తీవ్ర గాయాలపాలవడంతో బాలుడు సాగి సిద్దేశ్వరుని స్థానికులు అంబులెన్స్ సహాయంతో మెరుగైన వైద్య చికిత్స కోసం మేడ్చల్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడు సిద్దేశ్వరకు చికిత్స కొనసాగుతోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు. ప్రమాదా సంఘటన స్థలాన్ని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ దగ్గర వివరాలు సేకరించారు.

# గత 37 సంవత్సరాల నుంచి మా విద్యాసంస్థలకు ఎలాంటి రిమార్కు లేదు

- మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- ప్రతి సంవత్సరం ఉత్తమ ఇంజనీర్లను, డాక్టర్లను, ఫార్మసిస్టులను తయారు చేస్తున్నాం
- తప్పుడు వార్తలు రాయకండి : మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డి




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 5) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి గుట్టల మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుతం మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గిర్మాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన గుట్టల మల్లన్న జాతరలో పాల్గొని మాట్లాడుతూ సీఎంఆర్ కళాశాలలో జరిగిన ఘటనపై పలు మీడియా చానళ్ళు రకరకాలుగా ప్రసారం చేస్తున్నాయని, మేము ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదని మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గత 37 సంవత్సరాల నుంచి విద్యాసంస్థలు నడుపుతున్నామని మా విద్యాసంస్థల నుంచి ఫస్ట్ క్లాస్ ఇంజనీర్లను, డాక్టర్లను, ఫార్మసిస్టులను తయారుచేస్తున్నామని తెలిపారు. మా దగ్గర సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. ఏదైనా తప్పు జరిగితే మేమే బాధ్యత వహిస్తామని, తప్పుడు వార్తలు ప్రచురించవద్దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు.

## కీసర రజక సంఘం అధ్యక్షుడిగా

# జూపల్లి అశోక్ ఏకగ్రీవ ఎన్నిక



కీసర, మేజర్ న్యూస్ (జనవరి,5):రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కీసర గ్రామ రజక సంఘం అధ్యక్షుడు జూపల్లి అశోక్ తెలిపారు. ఆదివారం కీసరలో జరిగిన ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జూపల్లి అశోక్ మాట్లాడుతూ, రజకులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం కమిటీని ప్రకటిస్తూ ఉపాధ్యక్షుడిగా జూపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి భవాని శంకర్, జాయింట్ సెక్రటరీగా పిడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా జూపల్లి అశోక్, గౌరవ సలహాదారులుగా తంగళ్ళపల్లి కృష్ణ, జూపల్లి సాయిలు, జూపల్లి బిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# ఆటో బైక్ ఢీ: ఇద్దరికీ గాయాలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః

ఎదురుగా వస్తున్న ఆటో బైక్ ఢీకొని ఇద్దరికీ గాయాలైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... ఆదివారం సాయంత్రం బండవెల్లికిచర్ల గ్రామం నుండి కుల్కచర్ల వైపుగా వస్తున్న క్రమంలో కుల్కచర్ల నుండి బండవెల్కిచర్లకు వెళ్తున్న ఆటో పాంబండ శివారులో ఎదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఇందులో బైక్ పై ఉన్న గోపాల్ మరియు మల్లేష్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిది పరిగి మండలం మన్నెమోనిగూడ బాధితులు తెలిపారు. వీరిని 108లో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మహిళా అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం

## నేడు కడా కార్యాలయంలో ఇంటర్వ్యూలు

కొడంగల్, జనవరి 5 (మేజర్‌న్యూస్): పదవ తరగతి పాస్, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన మహిళా అభ్యర్థుల నుంచి ఉద్యోగ అవకాశం కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతిలో ఉన్న అమర్‌రాజ ఫ్యాక్టరీలో మొదటి ఆరు నెలల పాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో నెలకు రూ.12వేలు స్టయిఫండ్ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం మహబూబ్‌నగర్‌లోని అమర్‌రాజ ఫ్యాక్టరీలో ఉద్యోగంతో నెలకు రూ.15వేలు వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన 25 సంవత్సరాల్లోపు మహిళా అభ్యర్థులు తమ బయోడెటా, సర్టిఫికేట్స్ జిరాక్స్‌తో నేడు (సోమవారం) ఉదయం 10 గంటలకు కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

## మున్నూరు కాపుల ఐక్యతతోనే

# రాజ్యాధికారం సాధ్యం

## : పుట్టం పురుషోత్తం రావు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 5):మున్నూరు కాపుల ఐక్యతతోనే రాజకీయ అధికారాన్ని సాధించవచ్చుని రాష్ట్ర అపెక్స్ కమిటీ కన్వీనర్ పుట్టం పురుషోత్తం రావు అన్నారు.కీసర మండల శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుట్టం పురుషోత్తం రావు మాట్లాడుతూ, మున్నూరు కాపు సామాజిక వర్గం సోదరులు ఐక్యంగా ఉండి, రాజకీయంగా బలపడే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వరరావు పటేల్, సహకార నేతలు మల్యాల రమేష్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. కీసర మండల కాపు వర్గానికి చెందిన పెద్ద సంఖ్యలో కుల సోదరులు హాజరయ్యారు.

## జనాభా దామాషా ప్రకారం ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 05):జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేశ్ ఆధ్వక్షతన ఘట్‌కేసర్ లో ఆదివారం నిర్వహించిన మాదిగ విద్యార్థి యువగర్జన సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నాళ్లు మేము డప్పు కొడుతూ, చెప్పులు కుట్టుకుంటూ బతకాలని, బీసీల వర్గీకరణ మాదిరిగానే ఎస్సీలను ఎందుకు వర్గీకరించడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు సిద్ధంగా ఉన్నారని, ఆయనకు మద్దతుగా ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఫిబ్రవరి 2, 2025న మాదిగ విద్యార్థి యువగర్జన సభను నిర్వహిస్తున్నామన్నారు. మాదిగ విద్యార్థి యువ గర్జనకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదిగ రాజకీయ వేధిక టీ అధ్యక్షులు చంద్రశేఖర్, టీ దళిత బహుజన సమితి అధ్యక్షుడు మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ టీ కన్వీనర్ నరసింహ. టీ బహుజన రాష్ట్ర సమితి అధ్యక్షుడు స్టాలిన్, స్టూడెంట్ ఫెడరేషన్ టీ కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.